# శ్రీ రమణ జ్యోతి

డిసెంబర్ 2021

ఈ సంచికలో ...

# Sri Ramana Jyothi

December 2021

IN THIS ISSUE ...


| | | | |
|---|---|---|---|
| **1.** | **డా॥ కే.యస్. గారి 89వ ప్రవచనం** | డా॥ వి. రామదాస్ మూర్తి | 3 |
| **2.** | **శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు (శ్రీ దేవరాజ ముదలియార్)** | జి. శ్రీహరిరావు | 11 |
| **3.** | **శ్రీ భగవాన్ రమణ మహర్షి భక్తాగ్రేసరులు** | శ్రీ కె. సుబ్బమ్మ | 17 |
| **4.** | **ఆత్మ స్పృహ** | యెదవల్లి భరతయ్య | 21 |
| 5. | You're not the Doer | Dr. K. Subrahmanian | 30 |
| 6. | Kavyakantha's *Chatvarimsat* | V. Krithivasan | 38 |
| 7. | Kaupina Panchakam | Shankaracharya | 41 |
| 8. | Kowpinavantah Khalu Bhagyavantah | Suri Nagamma | 42 |
| 9. | TRA Narayana | | 45 |
| 10. | Aandavan - The Lord | | 49 |


## Events in Sri Ramana Kendram in December 2021

1. Satsang - Every Sunday - 9.00 - 10.45 a.m.
2. 3rd Sunday - Meditation - 9.00 - 10.45 a.m.
3. 21st - Punarvasu & Sri Bhagavan's 142nd Jayanthi

- 6.30 - 7.30 p.m. Bhagavan's Jayanthi will be celebrated in Sri Ramana Kendram on the following Sunday i.e. 26th December from 9.00 a.m - 12.00 noon.

( Devotees may please note that regular satsangs have resumed in the Kendram on Sundays, in addition to the provision to join satsang on-line. for details please contact Kendram Office).


© Copyrights of all the material used from Sri Ramanasramam publications in Sri Ramana Jyothi either in excerpted form, translated form or serialised form totally belong to Sri Ramanasramam, Tiruvannamalai.



**శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు: కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్**

**(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)**

# నచ్చిన పద్ధతిని ఆచరించు

డా॥ కే.యస్. గారి 89వ ప్రవచనం

అనువాదం: డా. వి. రామదాస్ మూర్తి

శుభప్రదమైన గణేశ్ చతుర్థి సందర్భాన ఈ రోజు మనం ఇక్కడ కలుసుకున్నాం. ఇంత తొందరగా ప్రొద్దుటే సమావేశం కావడం ఎంత కష్టమో నేను గ్రహించగలను. వినాయకుని పూజ చేయడానికి బదులు, ఇలా శ్రీరమణ కేంద్రానికి రావడంతో మంచి పని చేశామా అని మీలో కొందరు భావించవచ్చు కూడ. అలా ఆలోచించడం మానవ సహజం కూడ. ఇక్కడికి వచ్చారంటే, ప్రధానంగా మీరు భగవాన్‌లో వినాయకుని చూడగలిగారని మాత్రం చెప్పగలను. భగవాన్ యొక్క కృపతో మీరు ఏకత్వాన్ని దర్శించ గలుగుతున్నారు. కొద్ది కాలం పాటే అయినప్పటికీ, మనం ఈ అనుభవాన్ని పొందగలిగామంటే, అదృష్టవంతులమని భావించాలి. ఎందుకంటే అంతా ఒకటే అన్న భావనను కలిగి వుండడం ఎంతో ముఖ్యం. కాని మనస్థాయిలో సాధారణంగా  భిన్న అభిప్రాయంతో వుంటాం. భేదాలున్నట్లు పరిగణిస్తాం; అప్పుడప్పుడు ఇలా ఏకత్వం మనకు భగవాన్ కరుణవల్ల గుర్తుకొస్తుంది.

## సలహాలు అనవసరం

వివిధ సందర్భాలలో వేరు వేరు దేవతలను పూజించడాన్ని తప్పు పట్టడంలో అర్థం లేదు. ఇంతకూ ఈ ప్రపంచమన్నది చిన్నది. ప్రతి ఒకరు వేరు వేరు రీతుల్లో వ్యవహరిస్తుంటారు. వారిని ఇలా

నడచుకో, ఫలానా పూజ చెయ్యి, లేక చేయొద్దు అని చెప్పడానికి మనమెవ్వరు? అది మూర్ఖత్వమవుతుంది. అందరికీ తమ మార్గంలో నడచుకునే అవకాశం వుంది. నీకు ఏ పద్ధతి నచ్చుతుందో దాన్ని ఆచరించు అని భగవాన్ చెప్పేవారు. నేను ఇలా నడచుకుంటా నని అనుకుంటే అలాగే చేయి. ఒక్క అసాధారణ విషయాన్ని మాత్రం భగవాన్ నొక్కి చెప్పేవారు - అది ఏకత్వం గురించి. నీవెవరు అన్నది గ్రహిస్తే, అంతా ఒక్కటే అన్నది బోధపడుతుంది. గణేశ్, శివుడు, సుబ్రహ్మణ్యుడు, పార్వతి, విష్ణు, బ్రహ్మ, అన్నది ఒకటే. మరో మాటలో చెప్పాలంటే, వారు శరీరాలతో వున్నట్లు మీరు భావిస్తారు. నీ శరీరమే నీవు అన్న భావన వున్నంత కాలం, నీవు 'రూపం' గురించిన మౌలిక అభిప్రాయాన్ని మాత్రమే కలిగి వుంటావు. ఆ దృక్పథంలో వున్నంత కాలం వారిని వివిధ దేవుళ్ళగానే భావిస్తావు.

నిన్ను నీవు ఆత్మగా భావిస్తే, అప్పుడు అంతా, అన్నీ ఒకటే, 'ఏకత్వం' అన్న స్ఫురణ కలుగుతుంది. ఆ స్థితిని చేరినప్పుడు 'నామ రూపవర్జిత' అన్నది ఎఱుకలోకి వచ్చి, అన్నీ కూడ ఒక పేరు, ఆకారం లేని ఒకే శక్తి అన్న యథార్థం తెలియ వస్తుంది. అప్పటి వరకు, మనం ఏదో ఆకారాన్ని భావిస్తూ వస్తే క్రమంగా నిరాకార స్థితిని అవగతం చేసుకునే స్థాయికి ఎదుగ గలుగుతాం.

భగవాన్ యొక్క దయ, కృప, స్వభావాలను అవగాహన చేసుకునేందుకు ఈ విషయాలను గుర్తుంచుకోవాలి. ఆయన ఏ

పద్ధతిని విమర్శించలేదు. ఎవరైన, నేను వినాయకుడిని అర్చిస్తాను అంటే, అలాగే చేసుకో అనేవారు. ఇతరుల నమ్మకాలను ఖండించ కూడదన్నది ముఖ్యమైన విషయం. భగవాన్ ఈ సూత్రాన్ని ఖచ్చితంగా పాటించేవారు. తాము అక్షరమణమాలైను రచించినప్పుడు తమంత తాము వ్రాయ లేదు. పళనిస్వామి పలుసార్లు కోరిన ఫలితంగా ఆ రచన చేశారు. అందులో మొదటి శ్లోకం గణేశ్ యొక్క దీవెనలు కోరుతూ వ్రాసినది. అరుణాచల నరర్ కేట్ర .... భగవాన్ వినాయకుడిని 'కరుణాకర' - దయామయుడా! అరుణాచల వరుని కోసం చక్కని వివాహ పూదండను అల్లగలిగే బలాన్ని నాకు ప్రసాదించు అని సహాయాన్ని అర్థిస్తారు. నేను అక్షరాలతో (క్షయం కాని వాటితో) సుగంధ పుష్పమాలను తయారు చేయడంలో సహాయపడమని గణపతి యొక్క కృపను ఆశిస్తాడు. మనందరమూ ఆచరిస్తున్నట్లే గణపతి యొక్క ఆశీస్సులు కోరుకుంటాడు. ఎందుకని? భగవాన్ యొక్క ప్రభావానికి, లోబడిన వారు, మిగత ఎవరి పద్ధతులనూ ప్రతిఘటించరాదని వారి ఉద్దేశం. ఏదైన శిఖరాగ్రానికి చేరితే, అక్కడికి వచ్చేందుకు పలు మార్గాలున్నాయని తెలుస్తుంది. కాని ఆ స్థాయికి చేరక నేను ఈ మార్గంలో వచ్చాను, మీరు కూడ దాన్నే అనుసరించండి అని అనడం సరి కాదు. తాము కోరుకున్న మార్గం యితరులు ఎంచుకున్న దాని కంటే ఉత్తమమైనదని చెప్పడం సరికాదు. వారి ఇష్టానికి వారిని వదిలెయ్యాలి.

**వివిధ గాథలు**

భగవాన్ గురించిన ఒక అసాధారణ విషయమేమంటే, ఈనాటికీ, ప్రత్యేక ప్రకంపనలు గాలిలో మనకు తెలుస్తాయి. తమ ప్రాపంచిక కలతలను వదలిపెట్టి ఈనాడు గణేశుని కొలుస్తారు. అలాగే, ఏదైనా దేవాలయ పరిసరాలకు వెళితే కూడ, పూజా ప్రదేశాలకు వెళ్ళినా, అక్కడి పూజా వాతావరణాల కారణంగా మనలో పవిత్ర, ప్రశాంత భావాలు ఉద్భవిస్తాయి. వాటిపై మనం మరింతగా పెంపొందింప జేసుకుంటే, ఎంతో లాభదాయకంగా వుంటుంది. గణేశుడు కవులలో గొప్ప కవి.

గణేశుని గురించి ఎన్నో కథలు ప్రచారంలో వున్నాయి. తగిన వధువు కోసం వెదకుతున్న వినాయకుడు ఒక వటవృక్షం క్రిందకు చేరాడని ఒక గాథ. శ్రీరామకృష్ణులు ఈ వుదంతం అర్థం లేనిదని వ్యాఖ్యానించారు. ఒకసారి, గణేశుడు చెట్టు మీద కనిపించిన ఒక ఉడుతపై రాయి విసరగా, దాని వల్ల గాయపడిన ఉడుతకు గాయమై నెత్తురు కారిందట. ఇంటికి తిరిగి వచ్చిన అతనికి పార్వతి మొహం పై రక్తం కారడం కనిపించింది. కారణం అడిగినప్పుడు అతడు ఆ ఉదయం విసిరిన రాయి వల్ల జరిగిందని చెబుతుంది. దానితో చలించిపోయిన గణేశుడు, అది ఒక ఉడుత కాదు స్వయంగా తన తల్లి అని, ప్రపంచంలో, ప్రతి ఒక్క దానిలో ప్రత్యక్షంగా ఆ దేవి నెలకొని వుంటుందని గ్రహించాడు. ఆ అవగాహనతో వినాయకుడు వివాహం ప్రసక్తిని విరమించుకున్నాడు. మరొక గాథ ప్రకారం ఆయన స్వయంగా ఓంకారమని నమ్ముతారు.

అందుకే, ఇలాంటి సందర్భాలలో మనం పరిసరాల ప్రకంపనలకు మన హృదయాలను లోను చేసుకోవాలి. ఇలాంటి అనుభవాలకు అవకాశాలు మన దేశంలో ఎన్నో వుంటాయి. ఈ విషయం గురించి విదేశీయులు ప్రశంసాపూర్వకంగా చెప్పుకుంటారు. కొన్నేళ్ళ క్రిందట జర్మనీ దేశస్థుడు ఒకరు మన దేశంలో పెక్కుమంది పేదలున్నప్పటికి, తమ దేశంలో పేదలలో ముఖాలలో ఇక్కడి బీద ప్రజలలో అగుపడే ప్రసన్నత కనిపించ దన్నాడు. మన దేశంలోని ఇలాంటి ప్రత్యేకతలు ఎన్నో వున్నాయి. హరిద్వార్, హృషీకేశ్ లాంటి చోట్ల, ఎవ్వరి నుండి ఏమీ ఆశించకుండ నిరంతరం తపస్సు, ధ్యానాలలో మునిగి వుంటారు. ఏమీ ఆశించని వాళ్ళు, దేని కోసం తపస్సు చేస్తున్నట్లు? ఇలాంటి త్యాగగుణాలు కనబరిచే వాళ్ళు ఏ ఇతర దేశంలో అగుపడరు. ఇది ఎలాంటి త్యాగం? ఈ ప్రపంచంలోని సకల సుఖాలను త్యజించి, ఆ పరమాత్మతో ఏకత్వం చెందడం కోసం, అన్నీ వదులుకున్నారు. ఆ కారణంగా మన దేశం ఈనాడు ఇలా వుంది. మునులు, ఋషులు ఆచరిస్తున్న ఈ తపస్సుల ప్రభావం ఇది.

ఏ మారుమూల ప్రాంతంలో శుభ సంకల్పాలను తీవ్రంగా వాంఛించినప్పటికీ, అది ఆ దేశంలోనే కాదు మొత్తం ప్రపంచంలో దాని సత్ప్రభావాలు లభిస్తాయని శ్రీ వివేకానందుడు చెప్పేవాడు. భగవాన్ ఉద్దేశంలో, మనం పరితపించే సుఖశాంతులు మనలోనే వున్నాయి, బాహ్యంగా లేవు. అహం కారణంగా ఏ సమస్యలు ఎదురైనప్పటికీ, మనం ఈ శరీరం కాదని గ్రహించిన క్షణం, అసలైన ఆనందం, సుఖం కలుగుతుంది.

## భక్తాగ్రేసరుడు: శ్రీ గిద్దలూరి లక్ష్మీ నరసింహం

నిన్న (ఈ ప్రవచనానికి ముందు రోజు) దేహం చాలించిన శ్రీ లక్ష్మీ నరసింహం వృత్తిరీత్యా న్యాయవాది. కాని చాలా కాలం ముందు రమణాశ్రమం వెళ్ళి మహర్షికి శరణాగతి చెందారు. ఈ సందర్భంలో కొంతమందిని భగవాన్ కొన్ని కార్యాలకు ఎలా వుపయోగించుకొన్నారు అనడానికి ఇక్కడ ఒక ఉదాహరణ. ఆశ్రమ దినసరి నిర్వహణలో శ్రీ లక్ష్మీనరసింహం చాలా సేవ చేశారు. సర్వాధికారి అయిన నిరంజనానంద స్వామితో కలిసి పనిచేశారు. అక్షరమణమాలను తెలుగులోనికి అనువాదం చేయమని భగవాన్‌ను భక్తులు ప్రార్థించినప్పటికీ, కొంతకాలం పాటు ఏమీ సమాధానం ఇవ్వలేదు. ఆ తరువాత మళ్ళీ కోరినప్పుడు, ఆ పనిని ఎందుకు చేయరాదని మహర్షి లక్ష్మీనరసింహను అడిగారు. ఈ విషయాన్ని కొంత కాలం క్రితం లక్ష్మీనరసింహం స్వయంగా నాతో రమణాశ్రమంలో చెప్పారు.

తమిళంలో కొంత మాట్లాడగలిగినప్పటికీ, ఆ భాష బాగా తనకు రాదన్నారు. తనకు తమిళం ఇష్టం లేదనీ, తమిళంలో వ్రాసిన బోర్డులు చదవనని కూడ చెప్పారు. అందుకే భగవాన్ తనను అక్షరమణమాల తెలుగులోకి అనువాదం చేయమన్నప్పుడు తమిళం తెలియనివాడిని అనువాదం ఎలా చేయగలనని బదులిచ్చారట. కాని భగవాన్ అందులో కష్టమేముంది. ఆ పని చేయమన్నారట. తాము ఎలా అనువాదం చేయగలిగామో, ఆశ్చర్య మైందని నాతో అన్నారు. భగవాన్ కృపతోనే ఆ కార్యం

సాధించానన్నారు. అనువాదాన్ని చూసి, భగవాన్ బాగుందని చెప్పారట. తరువాతి రోజుల్లో ఎందరో అక్షరమణమాల తమిళం నుండి తెలుగులోని అనువదించినప్పటికి, లక్ష్మీనరసింహం గారి తెలుగు అనువాదమే ఈనాడు ఎక్కువగా ప్రచారంలో వుంది. ఎందుకంటే అది భగవాన్ అనుగ్రహ ఫలితంగా లక్ష్మీరసింహం గారు చేసినది. ఆ మాట చెబుతూ తరువాతి రోజుల్లో ఈ సంగతిని జనం నమ్మకపోవచ్చునని కన్నీటి పర్యంతం అయ్యారు.

## అపురూప స్పర్శ దీక్ష

తరువాతి రోజుల్లో తమిళంతో బాగా పరిచయమైంది. లక్ష్మీ నరసింహం ఎంతో నమ్రత కలిగి, తాను మహర్షిని కలిశానని తాను ఏదేదో చెయ్యదలచుకున్నానని కాని చెప్పుకోలేదు. ఎల్లాం ఒంద్రే అన్న తమిళ రచనను గురించి భగవాన్ తరచు చెబుతుండేవారు. "అంతా ఒకటే"నని దాని అర్థం. దాన్ని ఇతర భాషలలోకి అనువాదం చేయమని అడుగుతుండేవారు. రెండు సంవత్సరాల క్రితం ఆయన తెలుగు అనువాదం చేశారు. రమణజ్యోతిలో క్రమంగా ప్రచురించి నందువల్ల అందులోని చాలా భాగాలు మీకు పరిచయమై వుంటుంది. భగవాన్ గురించి ప్రస్తావన వచ్చినపుడు ఆయన నమ్రత, అంకితభావం వల్ల కళ్ళు వెలిగిపోయేవి. ఒక మధ్యాహ్నం పూట లక్ష్మీనరసింహం పుస్తకశాలలో కునుకు తీస్తుండగా, అటు వచ్చిన మహర్షి, అతడిని తమ కుడికాలి బొటన వేలితో కావాలని తాకారు. అలా చేయడం సాధారణంగా జరగదు. అప్పుడు మేల్కొన్న నరసింహం తనను తాకినది సాక్షాత్తు భగవాన్ తన ముందు

నిలుచుని వున్నారని తెలిసి కన్నీళ్ళు కార్చాడు. ఈ ఉదంతాన్ని ఎంతో ఉత్సుకతతో చెప్పుకునేవారు. దాన్ని 'స్పర్శ దీక్ష'గా పేర్కొన్నారు. బహుకొద్ది మంది భక్తులకు మాత్రమే ఆ అదృష్టం లభించింది.

కృష్ణమూర్తి గారు చెప్పిన ప్రకారం, పదిరోజుల పాటు లక్ష్మీ నరసింహం గారు నీరసంగా ఆరోగ్యం బాగులేక వుండడంతో ఆస్పత్రిలో చేర్చి, గొట్టం ద్వారా ఆహారం ఇవ్వాల్సి వచ్చింది. కాని భగవాన్ కృప వల్ల స్పృహ రావడంతో కళ్ళు తెరిచి, ఎదురుగా వున్న భగవాన్ ఫోటోను, చూస్తూ "రమణా, రమణా" అంటూ భగవాన్‌తో ఐక్యమయ్యారు. అలాంటి గొప్ప భక్తునితో కలిసి మెలిసి ఉండగలగడం మన అదృష్టంగా భావించాలి. తమ కుటుంబ సభ్యులకే కాకుండ తమతో మెలిగిన అందరినీ ఉత్తేజపరిచారు. ఆ కుటుంబానికి ఈ గొప్ప నష్టాన్ని భరించే మానసిక శక్తిని ఇమ్మని ప్రభువును వేడుకుందాం.

ఏ కొద్దిమందికో తప్ప భగవత్స్మరణ చేస్తూ ఈ ప్రపంచాన్ని వదలి పెట్టడం అసంభవం. అలాంటి వారిలో మనకు తెలిసి గాంధీజీ ఒకరు. తుపాకి గుండు దెబ్బ తిన్న సమయంలో 'హే రామ్' అంటూ కన్ను మూయడం ఆయనకే చెల్లింది. జీవించినంత కాలం పరమాత్మని స్ఫురణ కలిగి వున్నప్పుడే ఆ భాగ్యం లభిస్తుంది. కాని అది భగవంతుని కృప లేనిదే సాధ్యపడదు.

# శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు
## (శ్రీదేవరాజ ముదలియార్)

(గత సంచిక తరువాయి) అనువాదం: జి. శ్రీహరిరావు

తాయుమానువర్‌లోని శ్లోకాలను శ్రీ భగవాన్ తరచూ సిఫారస్ చేసేవారు. అందులో 15-23 శ్లోకాలూ, పాయప్పలలోని 14వ శ్లోకము శ్రీ భగవాన్ ఆదేశము మేరకు పారాయణలో చేర్చబడినవి. ఈ 9 శ్లోకాలూ ఆంగ్లములోనికి అనువదించబడి, ఆశ్రమం ద్వారా ప్రచురించబడినవి కూడా! ఒక సందర్భములో మండలత్తాళ్ లోని 8-11 శ్లోకాలనూ, శుకవారిలోని 12వ శ్లోకమునూ శ్రీ భగవాన్ బహు విపులముగా విశదీకరించారు. తమిళము తెలియని వారి సౌకర్యార్థము నేను వాటిని ఆంగ్లములోనికి అనువదించాను. శ్రీ భగవాన్ తరచూ ఈ శ్లోకాలను ఉదహరించేవారు.

తాయుమానువర్‌లోని ఇతర శ్లోకాలను కూడా శ్రీ భగవాన్ అప్పుడప్పుడూ ఉదహరించేవారు. వారు ఎన్నుకునే అధ్యాయాలు-శ్లోకములు సచ్చిదానంద శివంనీలై ఒండ్రు, పుణ్‌మాలై లోని 9వ శ్లోకము, చిన్మయానందగురులోని 11వ శ్లోకము, పాయప్పలలోని 36వ శ్లోకము. తాయుమానువర్‌లోని అనేక పద్యాలలో తరచుగా ప్రస్తావించబడే పదము ఒరుశౌల్‌నకు అర్థమేమిటని శ్రీ భగవాన్‌ను ప్రశ్నించాను. కరుణాకర కడవుళ్‌లోని నాల్గవ శ్లోకములో కూడా ఈ పదము కనిపిస్తుంది. అలాగే ఆనందకళిప్పులో 14వ శ్లోకము నందు కూడా! ''ఊరికేవుండు'' అని అర్థమని వివరించారు శ్రీ

భగవాన్. వారు తాయుమానువర్ నుండి తరచుగానూ, బహు విస్తారముగానూ పద్యములను ఉదహరించేవారు.

తాయుమానువర్ గురించి మాట్లాడుతున్నపుడు, శ్రీ భగవాన్ నా పై చూపిన కరుణ గుర్తుకు వస్తుంది. శ్రీ భగవాన్ ఆశీనులయ్యే సోఫా పక్కన, చుట్టూ తిరిగే ఒక పుస్తకాల అలమరాలో తాయుమానువర్ ప్రతి ఒకటి వుండేది. ఆ పుస్తకము చాలా పాతదై పోవడం వల్ల, శ్రీ భగవాన్‌కు సేవలో భాగంగా ఒక కొత్త పుస్తకాన్ని తెచ్చియిద్దామనుకున్నాను. ఆ సంకల్పానుసారంగా 1942 డిసెంబరు 24వ తారీఖున, శ్రీ భగవాన్ జయంతి పుణ్యదినాన, ప్రాతఃకాలమే లేచి శ్రీ భగవాన్‌ను దర్శించుకొని సాష్టాంగ ప్రణామము చేసి, జయంతి సందర్భముగా వారికి సమర్పించ దలచుకున్న కొత్త బట్టలూ, పండ్లు వారి పాదాల దగ్గరుంచి, ప్రేమతో వారిని సమీపించి ''మీ పుస్తకము పాతదైపోయింది. కనుక, స్వతంత్రించి ఈ కొత్త తాయుమానువర్ పుస్తకాన్ని తెచ్చాను'', అని మనవి చేశాను. కానీ, వారిని సమీపించక ముందే, వారి చేతిలో వున్న పుస్తకం 'శ్రీరమణః అరుణగిరి ఋషి'' నాకు ప్రసాదించారు.

ఈ పుస్తక విశేషాలను కూడా ఇక్కడ తెలియపరచాలి: ఆ సన్నివేశము కూడా శ్రీ భగవాన్‌కు భక్తులపట్ల వున్న కరుణ తెలియ పరుస్తుంది. శ్రీ జి.ఆర్. సుబ్బరామయ్యగారనే శ్రీ భగవాన్ భక్తులు శ్రీ భగవాన్‌కు చాలా సన్నిహితంగా వుండేవారు. వారు ఫెడరేటేడ్ ఇండియా అనే పత్రికలో ధారావాహికంగా కొన్ని వ్యాసాలు 'అక్షరజ్ఞ'

అనే కలం పేరుతో ప్రచురించారు. వాటిని ఆయన ఆశ్రమానికి పంపించారు. శ్రీ భగవాన్ వాటిని ఆశ్రమ గ్రంథాలయంలో భద్రపరిపించారు.

1942 సంవత్సరపు చివరి రోజులలో, పత్రికలు ఆ వ్యాస రచయిత మరణించారనే వార్త ప్రచురించాయి. శ్రీ భగవాన్, మరణ వార్త చూసి, సుబ్బరామయ్య గురించి ఆదరంగా మాట్లాడారు. అంతేకాకుండా, వారు అంతకు ముందు భద్రపరిచిన శ్రీ భగవాన్ గురించి వ్రాయబడిన వ్యాసాలను తెప్పించి, ఒక నోటుపుస్తకములో వాటిని అతికించి, చక్కగా సైజుకు కత్తిరించి ఒక కొత్త పుస్తకము లాగా తయారు చేశారు. ప్రేమతో ఆ పనిని ముగించి, ‘‘తాను రాసిన వ్యాసాలన్నీ ఒక పుస్తకరూపంలో ప్రచురింపబడాలనే కోరిక వారికి బలంగా వుండేది. ఇప్పుడు నేను వాటిని ఒక పుస్తకం చేశాను’’ అన్నారు శ్రీ భగవాన్: శ్రీ భగవాన్ జయంతి అప్పటికి ఒక పదిహేను రోజులు మాత్రమే వున్నది ఆ పుస్తకం పట్ల శ్రీ భగవాన్ కనపరిచిన శ్రద్ధను గమనించి, నేను ఆశ్రమం ఆఫీసుకు వెళ్ళి జయంతిలోపున ఆ పుస్తకాన్ని ముద్రింపించడం వీలవుతుందా అని వాకబు చేశాను. వారు వీలవుతుందని చెప్పి జయంతికి ముందే శ్రీ భగవాన్ కరుణ వల్ల పుస్తకాన్ని ప్రచురించారు. ‘‘శ్రీ భగవాన్ కరుణాపూర్వక ఆశీస్సులతో’’, అన్న ఆశీర్వాదం టైపు చేయబడిన కాగితాన్ని అతికించి వున్న పుస్తకాన్ని శ్రీ భగవాన్ చేతిలో పట్టుకుని, నా కోసం ఎదురు చూస్తున్నారు. ఆ శుభదినాన అపారమైన కరుణతో ఆ పుస్తకాన్ని నాకు ప్రసాదించారు.

ఒక భక్తుని కోరిక, కనీసం అతని మరణానంతరమైనా, తీర్చ బడాలని శ్రీ భగవాన్ ఉద్దేశమని నాకు అర్థమయింది. చాలా ఆనందించారు కూడా! శ్రీ భగవాన్ దీవెన, ఇతర భక్తులకు కూడా వర్తిస్తుందని నాకు ధైర్యాన్నిచ్చింది. మన సంకల్పం ధర్మబద్ధమూ, పుణ్యకారకమూ అయినప్పుడు శ్రీ భగవాన్ దానిని ఉపేక్షించరని నాకు నమ్మకం కలిగింది. తీరని కోరికలనే బంధాలనుండి జీవులను రక్షించి, స్వతంత్రులుగా చేయడం శ్రీ భగవాన్ వంటి జ్ఞానులు చూపు కరుణ అని గ్రహించాను.

తమిళ పారాయణముల నుండి సెలవు తీసుకునే ముందు, శ్రీ భగవాన్ నాపై చూపిన కరుణను కృతజ్ఞతాపూర్వకంగా నేను పాఠకులకు తెలియపరచాలి. ప్రసిద్ధిగాంచిన అనేకమంది తమిళ రచయితల పాటలు నేను శ్రీ భగవాన్ ముందు పాడేవాడిని. వాటిలో శ్రీ రామలింగస్వామి వారు రచించిన ఈ పాట ఒకటి. పాట సారాంశము ఇలా వుంటుంది.

తండ్రి కొడుకును దండించేటప్పుడు, తల్లి పరుగున వచ్చి బిడ్డను కావులించుకొని కాపాడుతుంది. అలాగే తల్లి దండించే టప్పుడు తండ్రి కాపాడుతాడు. భస్మధారివై చిదాకాశంలో తాండవ నృత్యం చేసే సదాశివా, నీవు నాకు తల్లివీ తండ్రివీ. కాబట్టి, నా ప్రార్థన విను. ఇక ఈ కొట్టడాలను ఆపివేయి. నేనిక భరించలేను. ఇంతేకాకుండా, అనేక సంవత్సరాలుగా నా ఉత్తరాలలో, శ్రీ భగవాన్‌ను 'నా తల్లీ-తండ్రీ' అని సంబోధించే వాడిని. 'రమణుల

బిడ్డ' (రమణశై) అని సంతకం పెట్టేవాడిని. ఉత్తరమంతా ఇంగ్లీషులో వున్నా అలా సంబోధించడం సరియైనదని నాకు తోచేది. ఒక చంటిబిడ్డ, ప్రేమకోసం, రక్షణకోసం, ఆదరం కోసం తన తల్లి తండ్రుల దగ్గరకు ఎలా వెళుతుందో, శ్రీ భగవాన్ దగ్గరకు అదే భావంతో వెళ్ళడం సరియైన పద్ధతి అని నాకు తోచింది. ఎవరైనా, పాడుతున్నప్పుడు 'తల్లీ-తండ్రీ' అనే పదం వచ్చినప్పుడూ శ్రీ భగవాన్ నా వైపు చూసి చిరునవ్వు నవ్వేవారు. నాకు గుర్తున్నంతవరకూ పైన ఉదహరించిన పాటా, ఇంకొక కీర్తన, ఎవరైనా శ్రీ భగవాన్ సమక్షంలో పాడినప్పుడు వారు తప్పకుండా నా వైపు చూసేవారు. చాలామందికి ఇలాంటివి చాలా స్వల్ప విషయాలుగా కనిపించ వచ్చు. కానీ నాలాంటి అనర్హుడిని కూడా ఆ దైవము గుర్తుంచు కుంటున్నారనే విషయము కలిగించు ఆనందము వర్ణనాతీతము.

ఒకసారి, 1946 జూలై ఏడవ తారీఖున, ఉదయం పావు తక్కువ పది గంటలకు నేను హాలులోనికి వచ్చాను. ఆ సమయానికి శ్రీ నటరాజన్, (తరువాత శ్రీ 'సాధుఓం'గా ప్రసిద్ధి చెందారు) శ్రీ జానకీమాత శ్రీ భగవాన్ సందర్శనానికి వచ్చారు. శ్రీ జానకీమాత ప్రచురించే పత్రిక అరుళ్‌కు 'మాతాదాసన్' అనే పేరుతో శ్రీ నటరాజన్ సంపాదకులుగా వ్యవహరించే వారు. అంతకు ముందురోజు శ్రీ నటరాజన్ తాను రచించిన కొన్ని పద్యాలు శ్రీ భగవాన్ సన్నిధిలో పఠించారు. నేను వచ్చే ముందు వారు ఆ రోజున యింకొన్ని పద్యాలు చదవడం జరిగిందట. నేను హాలులోనికి

ప్రవేశించగానే, శ్రీ భగవాన్ నాతో, ‘‘వీరు నన్ను అమ్మయ్యప్ప అని సంబోధిస్తూ ఈ వేళ ఇంకొన్ని పద్యాలు పఠించారు. ఆ పదము మీ కిష్టము కాబట్టి, మీరు హాలులో వున్నారేమోనని చూశాను. కానీ, మీరు లేరు’’ అన్నారు. నేనా పద్యాలను తీసుకొని చదివాను. నాలాంటి కొంతమంది అదృష్టవంతులకు ఇలాంటి శ్రీ భగవాన్ లీలలను చూడగలిగే భాగ్యము కలిగింది. (సశేషం)

(ఈ రచన శ్రీ రమణాశ్రమము ద్వారా ప్రచురింపబడిన ‘మై రికలక్షన్స్ ఆఫ్ భగవాన్ శ్రీ రమణ మహర్షి’ అనబడే గ్రంథము నుండి అనువదింపబడినది.)

**సోమరి నైతిని మిన్నని సుఖ నిద్ర కన్న వేరెది గతి యరుణాచలా**

అరుణాచలా! ఎంతో దుర్లభమయినటువంటి మానవ జన్మ పొందిన నేను జన్మ సాఫల్యమునకు కావలసిన ఆధ్యాత్మ చింతన చేయక, అన్నపానాదులు స్వీకరించుటయందు, నిద్రించుటయందు నా సమయాన్నంతటిని వృథా చేయుచున్నాను. అంతిమ ఘడియలు ఆసన్నమైన తరుణంలో నీ తీర్పు చెప్పవలసి వచ్చినప్పుడు మానవ జన్మను వృథా చేసినందుకు గాను ఈ జీవిని మానవునిగా గాక ఇతరమైనటువంటి దేహములు దాల్చి జన్మ నొంద వలెనని నీవు ఆదేశించినచో అట్టి జన్మ ఎటుల ఉండునో, దయచేసి ఆనతీయుము, అరుణాచలా! **-- అరుణాచల అక్షరమణ మాల**

## శ్రీరమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు

# శ్రీమతి గ్రిద్దలూరి వెంకట సుబ్బమ్మ

మద్దాళి బాలసరస్వతి

(“పిల్లల్ని పాలి తీర్థంలో పడేసి, నేను అందులోనే పడతాను” అని, భర్త పోయిన నాలుగో రోజు ఆమె అన్న మాటలు విన్న శ్రీమతి సుబ్బలక్ష్మమ్మ గారు వెళ్ళి శ్రీ భగవానులతో వెంకటసుబ్బు ఇలా అంటున్నది, అని విన్నవించగా, “నేను లేనా! ఆమెకి ఎందుకీ చింత?” అని శ్రీ భగవానులు మా అమ్మకు ఇచ్చిన అభయమే ఈ రోజుకీ మమ్ములను వెన్నంటి సదా కాపాడుతున్నది).

శ్రీ భగవానుల దృష్టి, స్పర్శతో పాటు, “నేనున్నాను కదా!” అని అభయం పొంది శ్రీ భగవానుల అభయాంబుధిలో తేలియాడి, వారి నామస్మరణతో శరీరం వదిలిన ధన్యజీవి మా అమ్మ, శ్రీమతి గ్రిద్దలూరి వెంకట సుబ్బమ్మ. భర్త గ్రిద్దలూరి సత్యనారాయణ రావు గారు శరీరం వదలగా, ఆ రోజులలోనే “నారాయణరావు కుటుంబం సంగతి ఏమిటి?” అని శ్రీ భగవానులు మా పెదనాన్న శ్రీ సాంబశివ రావు గారిని అడుగగా, వారు “నా ప్రాణం ఉన్నంత వరకు నా తమ్ముడి పిల్లలకు ఏ లోటు రానివ్వను” అని శ్రీస్వామికి మాట ఇచ్చి, ఆ ప్రకారమే 1962వ సంవత్సరంలో కాలం చేసేవరకు మమ్ములను కంటికి రెప్పలా వారి పిల్లల కన్నా ఎక్కువగా ఏ లోటూ రాకుండా చూచారు.

మా అమ్మ తలుపూరి వారి ఇంటి ఆడపడుచు. గ్రిద్దలూరి వారి ఇంటి 3వ కోడలు. మా నాన్నగారు గ్రిద్దలూరి సత్యనారాయణ రావు గారు. వారు వేలూరులో టీచరుగా చేసేటప్పుడు శ్రీ ప్రణవానందుల వారి ద్వారా 1922వ సంవత్సరము, కృత్తికా దీపోత్సవం మరుసటి రోజు శ్రీ భగవానులను దర్శించి, ప్రథమ దర్శనంలోనే సంపూర్ణ శరణాగతి చెంది, వారం వారం వేలూరు నుంచి అరుణాచలం వచ్చి, శ్రీ భగవానుల సన్నిధిలో గడిపి వెళ్ళేవారు.

నాన్నగారు తన 24వ సంవత్సరంలో శ్రీ స్వామిని దర్శించి, దాదాపు 17 సంవత్సరాలు పాటు శ్రీ భగవానుల అనుగ్రహాంబుధిలో ఓలలాడి, తన 41వ ఏట శ్రీస్వామి సన్నిధిలో వారి పాదాల చెంత శరీరం వదిలిన ధన్యశాలి.

మా నాన్నగారు 1939వ సంవత్సరం ఫిబ్రవరిలో శ్రీ భగవానులలో లీనమైన తరువాత, మా పెదనాన్న గారు శ్రీ భగవానులకు ఇచ్చిన మాట ప్రకారం, మమ్ములను నెల్లూరుకు తీసుకొని వచ్చి, మా ఆలనా, పాలనా, చదువులు, పెళ్ళిళ్ళు అన్నీ చూచిన ప్రేమ మూర్తి. వీరే శ్రీ భగవానులకు బదులు ఈ ఆశ్రమ వీలునామాలో సంతకం చేసిన అదృష్టశాలి.

మా తల్లిదండ్రులకు మేము నలుగురు సంతానం. మా నాన్నగారు వెళ్ళిపోయే సమయానికి మా అక్క రుక్మిణికి 15 సంవత్సరాలు, నాకు తొమ్మిది సంవత్సరాలు, మా తమ్ముడు కృష్ణ

మూర్తికి రెండున్నర సంవత్సరాలు, మా చెల్లెలు వరలక్ష్మికి 8 నెలల వయస్సు. నాకు, మా అక్కకి తాతగారి వద్ద ఉన్నట్లు శ్రీస్వామి జరిపించండి'' అని వారికి అప్పజెప్పింది. కానీ ఆమె కన్నా ఇరవై రోజుల ముందే, జూన్ 1వ తేదీ అనాయాసంగా హార్ట్ ఎటాక్‌తో వారు కాలం చేశారు. నా కోసం సీటు రిజర్వు చేయటానికి వెళ్ళారని కంటతడి పెట్టుకుంది.

''భగవాన్! మా అబ్బాయి మామగారు పోయారు. నా కొడుకు, కోడలు పదవరోజుకి వెళ్ళి రావాలి. ఈలోగా నాకు ఏమైనా జరిగితే వాళ్ళు వెళ్ళటానికి కుదరదు. అందువల్ల వారి కార్యక్రమాలు అయ్యే వరకు నన్ను తీసుకు పోవద్దు'' అని రోజూ నమస్కారం చేసేదట. అది విన్న మా మరదలు ఆమె పెద్ద మనసుకు నమస్కారం చేసింది.

19వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు హేమరేజ్ వచ్చి రక్తం వాంతి అయ్యింది. కళ్ళజోడు అడిగి తీసుకొని, శ్రీ భగవాన్ ఫోటో, అరుణాచలేశ్వరుడి ఫోటో, మాస్టర్ సి.వి.వి. మరియు వి.పి.ఎస్. గారి ఫోటోలు, మా పెదనాయన సాంబశివ రావు గారి ఫోటో, మా నాయనగారి ఫోటో చూచి అన్నిటికీ నమస్కారం చేసి, ''ఈ కళ్ళజోడుతో పని అయిపోయింది'' అని తీసేసింది. ఆ సాయంత్రం మా అక్క రుక్మిణి వచ్చి, ''అమ్మా! అమ్మా!'' అని రెండుసార్లు పిలిచినా బంధవిముక్తి అయినట్లు పలక లేదు. అప్పటి నుంచి అరుణాచల స్మరణం చేసుకుంటూ ఉండిపోయింది.

6 గంటలకు మా అక్క కొడుకు డాక్టర్ విజయరామారావు వచ్చి చూచి, ''24 గంటలు టైం. దగ్గరే ఉండండి'' అని చెప్పి వెళ్ళాడు. ఆరున్నర గంటలకు మా తమ్ముడు ఆఫీస్ నుండి వచ్చి, ''ఎలా ఉన్నావ్?'' అని పక్కన కూర్చొని అడిగితే వాడి చేయి పట్టుకొని పది నిమిషాలు కూర్చుంది. మాతమ్ముడు ''ప్రేయర్ చేసుకుని వస్తాను'' అని, ప్రేయర్ అయ్యాక విష్ణు సహస్రనామం పారాయణ మొదలుపెట్టి చేస్తుండగా, ఆఖరి శ్లోకం వరకు వచ్చేసరికి ''రమణా!'' అంటూ కళ్ళు తేలవేస్తే, మా అక్క రమణ తీర్థం పోయించి టెంకాయ కొట్టించి, హారతి తెప్పించింది. (ఎవరైనా శరీరం వదిలి వెళ్ళేటప్పుడు టెంకాయ కొట్టి, హారతి ఇవ్వాలని మా అక్క చెప్పేది) అందరూ ''అరుణాచలశివ'' చెబుతుండగా అరుణాచల రమణునిలో లీనమైంది.

''శ్రీ భగవానులు, ''నేను లేనా! ఆమెకి ఎందుకు చింత?'' అని ఇచ్చిన అభయంతో, జీవితమంతా స్వామి స్మరణతో గడిపి శరీరం వదిలిన ధర్యజీవి మా అమ్మ.

శ్రీరమణ అనుగ్రహం పొందిన ధన్య దంపతులు మా తల్లిదండ్రులు. శ్రీస్వామి అనుగ్రహాంబుధిలో తేలియాడడం, మా అమ్మకి ఇచ్చిన అభయహస్తం నీడలో మేము జీవించడం, వారి సంతతిగా పుట్టడం, మా జన్మలను సార్థకం చేసుకోవడానికి రమణులను ధ్యానించడం, మా నాన్నగారిని ప్రణవానందుల ద్వారా పిలిపించుకొని అనుగ్రహం ప్రసాదించడం అన్నిటికీ శ్రీ భగవానుల కరుణయే కారణం. శ్రీ స్వామికి మనసా, శిరసా, వచసా ఇవే మా నమస్సుమాంజలులు.

# 'ఆత్మ' స్పృహ

- యెడవల్లి భరతయ్య

ఈ సృష్టికి పూర్వం ఆత్మయే ఉన్నది కానీ తెలిసినట్లుగా ఉంటూ తెలియకుండా ఉన్నది. ఈ విషయము సామాన్య జనులకు అవగాహన లోనికి రానిది. ద్రష్టలు, పండిత ప్రకాండులు దీనిని దర్శించగలరు. ఇది అనన్య భక్తిప్రపత్తులతో సాధ్యమగును.

ఆత్మ నిత్యమైనది, సత్యమైనది, పూర్ణమైనది, స్వయంప్రకాశ మైనది, అచంచలమైనది, సర్వవ్యాపకమైనది. ఇది నిస్సంగము. నిర్వికారమైనది, శుద్ధ చైతన్యమైనది, సద్రూపమైనది. వికారములు లేనిది. ఆత్మ పుట్టునదికాదు, పెరుగునది కాదు, క్షీణించునదికాదు, నశించునది కాదు. ఆత్మ అద్వితీయము, స్వజాతీమత, విజాతీమత, స్వగతభేద రహితమైనది. ఇది చిద్రూపమైనది, జ్ఞానరూపమైనది. 'విజ్ఞాన ఘనం చైతన్యం' అని చెప్పబడినది.

ఆత్మపరిణామము చెందనిది. చతుర్దశభువనాలలో వ్యాపించి యున్న చైతన్యమే ఆత్మ. గమనాగమనాలు లేనిది. ఆత్మ అకర్త, అప్రమేయము శాశ్వతము. ఆత్మ ఏ అస్త్రశస్త్రములతో ఛేదించ బడునది కాదు. దహింపబడజాలదు, నీటిచేత తడవజాలదు, గాలిచే కదిలించబడదు. చిద్రూపము. ఇది సరళమైనది. సూటియైనది. నిత్యజ్ఞానఘనము. స్వస్వరూపము అనుసంధానమే. పాంచభౌతిక పదార్థము కాదు. సాక్షీభూతంగా వున్నది. శుద్ధసచ్చిదానందము. తురీయస్థితే ఆత్మస్థితి. పంచకోశాలకు, జ్ఞానేంద్రియాలకు మనస్సుకు, బుద్ధి, చిత్తము అహంకారములకు అందనది అతి చిత్రమైనది ఆత్మ.

మనకు ఆత్మసాక్షాత్కారమైనపుడు ఈ ప్రపంచమనే నిమిత్తము అవసరముండదు. దృక్కే ఆత్మ. స్థూల, సూక్ష్మకారణ శరీరాలకు వేరైనది. పంచకోశాలకు అతీతముగా నున్నది. మూడు అవస్థలకు సాక్షియై, సచ్చిదానంద స్వరూపమైనది, వాసనాక్షయమగుటయే ఆత్మ సాక్షాత్కారము. తలంపులు, ఆలోచనలు, వాసనలు తొలగినచో ఆత్మ లభించును. ఆత్మ స్వతఃసిద్ధము. హృదయ అంతర్జ్యోతి, స్వయంప్రకాశ వస్తువుల ద్వారా ప్రకటితమగుచు, తాను మాత్రము స్వయంగా తెలియకుండానుండునది. ప్రజ్ఞయే ఆత్మ. మనలోని ఆద్యంత రహితము, నిష్క్రమము, ఆనంద మయము. షడ్వికారములులేనిది అవ్యయమైనది. సృష్టి, స్థితి, లయాలకు అధిష్టానముగా వున్నది ఆత్మ. తరంగాలు లేని సాగరమువలె ఆత్మ నిశ్చలమైనది, ప్రశాంతమైనది. ఆత్మయే బ్రహ్మమను ప్రతిపాదన ఉపనిషత్తులందు నాలుగు మహావాక్యముల ద్వారా తెలియజేయబడినది.

ఋగ్వేదంలో ఐతరేయ ఉపనిషత్ ద్వారా 'ప్రజ్ఞానం బ్రహ్మ' అను మహావాక్యము, సామవేదంలో ఛందోగ్యోపనిషత్తునందు 'అహం బ్రహ్మాస్మి' మహావాక్యం ద్వారా అనుభవ వాక్యంగా, యజుర్వేదంలో బృహదారణ్యక ఉపనిషత్తునందు 'అహం బ్రహ్మాస్మి' మహావాక్యం, అధర్వణ వేదంలో మాండూక్యోపనిషత్తునందు 'అయమాత్మా బ్రహ్మ' అను మహావాక్యం ద్వారా ఆత్మ బ్రహ్మమైక్యము తెలియజేయబడుచున్నది.

ఆత్మ ఆద్వయము (రెండవది లేనిది) నిత్య ప్రజ్ఞనే ఆత్మ నిర్వికారము, నిస్సంగము, నిరంజనము సద్రూపమే ఆత్మ. ఆత్మనే

పరమేశ్వరుడు, సదాశివుడు, బ్రహ్మ అని గ్రహించవలెను. కాబట్టి ఆత్మను దర్శించిన మహర్షుల ద్వారా, ద్రష్టల ద్వారా, పండిత పరాకాష్ఠల ద్వారా, వేదాల ద్వారా, శృతి ద్వారా విన్నారని నమ్మాల్సి వుంటుంది.

ప్రకృతిలో దుప్పి (మగజింకలకు) కస్తూరి అంటే మహా ప్రాణము. దాని వాసనను చూసి శరవేగంగా పరిగెత్తుచుండును. ఆ కస్తూరి ఇంకా ముందున్నదన్న భావనతో కాని ఆ కస్తూరి దానిలోనే వున్నదన్న విషయము తెలియదు. అట్లాగే జీవులు కూడా పరమేశ్వరుడి గురించి కాశి, శ్రీశైలం ఇతర క్షేత్రాలకు పరుగెత్తు తాము. నిజంగా ఆత్మజీవుడి హృదయ కుహరమందే, కలదన్న విషయము తెలియదు. దీనిని రూఢిగా నమ్మాలి. సర్వవ్యాపకుడు బ్రహ్మము. ప్రకృతి పంచమహాభూతముల చేత ఏర్పడినది. (ఆకాశము, వాయువు, నీరు అగ్ని, పృధ్వి, అట్లాగే వాటితన్మాతల ద్వారా మన శరీరాలు ఏర్పడినవని గ్రహించవలెను. కర్మఫలాన్ని ఆశించకుండా ఈశ్వరార్పణబుద్ధితో కర్మలు, ప్రధానంగా నిత్యనైమిత్తిక కర్మలు ఆచరించడం వలన ఆత్మతత్త్వజ్ఞానం సంపాదించి మోక్షము పొందవచ్చును.

అన్నింటిని తనలో ఇముడ్చుకొంటుంది కాని తాను మాత్రమే దేనిలో ఇమడదు. ఆత్మ అసంగ బ్రహ్మస్వరూపము. ఇది చిద్రూప మైనది, విజ్ఞానఘని, సచ్చిదానంద స్వరూపము. దేదీప్యమైన జ్యోతి స్వరూపము, స్థిరమైనది. ప్రపంచము అస్తి, భాతి, ప్రియ, నామ రూపాలతో కల్పితమైనది. నామరూపాలు కల్పితములు కావున వాటిని తొలగించినచో ఆత్మయే వుండును.

సత్తు, చిత్తు, ఆనందములు, ఆత్మస్వరూపములు, జాగృత్, స్వప్న, సుషుప్తిలకు అతీతంగా తురీయము అదియే ఆత్మ సాక్షి భూతంగా వుంది. అపరిచ్ఛిన్నమైనది. ఈ జగత్తంతయు ఆత్మ యందు అదృష్టమై, నిస్సంగమై, నిరంజనమై, పరిపూర్ణ శుద్ధమై, శుద్ధచైతన్యమైనది.

ఆత్మ ఒకానొక దృశ్య వస్తువువలె చూడబడునది కాదు, ఆత్మ ఇంద్రియములచే గోచరించబడదు. మనస్సుచే చింతింపశక్యము గానిది. మనస్సు లయించినపుడు మాత్రమే శేషముగా మిగిలేది ఆత్మ. ఆదిశంకరుని విరచితమైన తత్వబోధ అను ప్రకరణ గ్రంథము లో ఆత్మను నిర్వచించబడినది. ఈనాడు విశ్వంలో వేదవిజ్ఞాన శాస్త్రము అగ్రశ్రేణిలో ఉండుటకు కారణము ఆదిశంకరుడే అని మరచిపోకూడదు. ఆత్మతత్వ విచారణయే సనాతన ధర్మమన బడును. ప్రస్థానత్రయములందు (ఉపనిషత్తులు, బ్రహ్మజ్ఞానము, భగవద్గీతలకు) స్పష్టముగా తేటతెల్లంగా, ఆత్మను తెలియ పరచటమైనది. పరమాత్మను (బ్రహ్మమును) తెలిసికొనవలెనన్న త్రిగుణములను, (తమోగుణము, రజోగుణము, సత్వగుణము) లను అధిగమించవలెను. సాధనాసంపత్తిలో తీవ్ర సాధన చేయు వారికి ఆత్మ లభించును.

ఇచట తెలుసుకొనవలసిన అంశాలను -

సర్వం ఖల్విదం బ్రహ్మ
బ్రహ్మ సత్యం జగన్ మిథ్యా
ఏకమే అద్వితీయం బ్రహ్మ
సత్వం జ్ఞానం అనంతం బ్రహ్మ

అనేవి అద్వైత సిద్ధాంతాలు. శాస్త్రవాక్యాలు, విశ్వాసాన్ని కలిగిన వారికి ఏకాగ్రలక్ష్యంతో బుద్ధి నిలిపినచో ప్రత్యగాత్మ (బ్రహ్మ) విదితమగును.

శమదమాది గుణాఢ్యుడై, శాంతచిత్తుడూ, నిత్యానిత్య వస్తు వివేకజ్ఞానము కలిగినవాడు, వివేకవైరాగ్యము కలవాడికి ఆత్మ స్ఫురించును. లోకవ్యాపారాలన్నిటికి ఆధారభూతమైన ఆత్మ మనకు అన్నింటికన్న దగ్గరగా వున్నదని గ్రహించవలెను.

మాయ తొలగనిచో ఆత్మ ప్రకటితముకాదు. దానికి పరమేశ్వరుని అనుగ్రహము కావలెను. (భూమి, జలములు, అగ్ని వాయువు, ఆకాశము, సూర్యుడు, చంద్రుడు, జీవుడు ఈ ఎనిమిది అష్టమూర్తులు ఆత్మస్వరూపములే. చిత్తమునందలి కల్మషములను దూరం చేసుకుని దృశ్యవాసనలు, కోరికలు, తలంపులు మున్నగు దోషములను ప్రయత్నపూర్వకంగా తొలగించితే స్థిరమైన, నిర్మల మైన మనస్సు ఆత్మయందు లయమగును.

అద్వితీయాత్మ స్థితిరూపమైన మోక్షానికి ఒకే ఒక మార్గము జ్ఞానము. ఎల్లప్పుడు జ్ఞాన ఐశ్వర్య, శక్తి, బల వీర్యతేజస్సులలో ఆత్మకూడియుండును.

ఏకాగ్రదృష్టిలో, నిష్ఠతో ప్రతిదీ బ్రహ్మస్వరూపంగా భావించాలి. అన్నింటిలో ఉండే పరమాత్మను చూడాలి. ఆ వస్తువులలోని సర్వ మూలతత్వాన్ని తెలిసికొన్నచో ఆనందాన్ని కలిగించును.

యోగారూఢుడై అచంచల భక్తి విశ్వాసంతో పట్టుదలతో సర్వకాల సర్వావస్థలయందు కర్మలను ఫలాపేక్షలేకుండా అన్ని

పనులను పరిత్యజించి భవబంధముక్తికోసము ప్రయత్నించిన ఆత్మను చేరును. బ్రహ్మ (ఆత్మ) కారణము. జగత్తుకార్యము. మృత్తిక యొక్క గుణము అన్ని కుండలకు కలిగియున్నది. అట్లే బ్రహ్మయొక్క గుణములన్నీ జగత్తునందున్నవి.

దృశ్య భోగముల యెడల విరక్తి కలిగి సత్యమగు పరమాత్మనే ఆశ్రయించవలెను. సృష్టి బ్రహ్మమునందే పుట్టి బ్రహ్మము నందే లయమగును.

అంతేకాక మూడింటిని ఈషణత్రయాన్ని పుత్రేషణ, విత్తేషణ, దారౌషణలను, అట్లే అహంకార మమకారములను వదిలి వేయవలెను. వివేక వైరాగ్యములను, శ్రవణ, మనన, నిధిధ్యాసలను పెంపొందించుకొనవలెను. మనస్సును అంతఃముఖమొనర్చి తత్వ విచారణచే దానిని ఆత్మయందు స్థాపించవలెను. అదియే మోక్షస్థితి.

ప్రతిబింబము జగత్తు. పరమేశ్వరుని మాయా స్వరూపము వలన మనకు ఆత్మ అవగతము కావుటలేదు. ఎంత ధీశక్తివంతుడై నప్పటికి భగవంతుడి అనుగ్రహము లేకపోయిన మాయ తొలగుట లేదు. మాయ తొలగినచో ఆత్మ ప్రకటితమగును. మాయ అనగా లేనిది ఉన్నట్లుగా, ఉన్నది లేనట్లుగా కనబడును. ఇంద్రజాలికుడు కరెన్సీనోట్లను సృష్టించటము. మనిషిని రెండుముక్కలు చేసి తిరిగి బ్రతికించటములాంటిది మాయ.

శాస్త్ర సమాకృతమైన వివేకదృష్టితో ఆత్మ చక్కగా దర్శన మగును. ఆత్మ నిర్వికారమై దేశకాలాతీత స్థితి కలది. ఆకాశము వలె అంతటను చొచ్చుకొనివున్నది ఆత్మను శోధించు వేదము నిత్యము.

పంచకోశాలను, అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయములను. మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారములను, వాసనాత్రయాలను 1) లోకవాసన, 2) దేహ వాసన 3) శాస్త్ర వాసనలను వదిలివేయవలెను.

ఆత్మతత్వ విచారణమే సనాతన ధర్మమనబడును. ఆత్మ ఇంద్రియములకు గోచరించబడదు. మనస్సు లయించినప్పుడు శేషించిన వస్తువే ఆత్మ. మనస్సనగా ఆలోచనలపుట్ట. కోరికల సమూహమే వాసనల సమూహము, చిత్తమందలి మాలిన్యాలు అనేక తలంపులు కొన్ని వేల ఆలోచనలు ప్రతిదినము వస్తూ పోతుంటాయి. ఇది ఇంకొక దానిపై ఆధారపడియున్నది. కాబట్టి దీనిని లయం చేసినచో ఆత్మ ప్రకటితమగును. ఆత్మజ్ఞానము కలిగినచో సంసార చక్రభ్రమణాలుండవు. ప్రత్యగాత్మయే తానని, చక్కని అనుభవముతో పొందబడును. దేనిని తెలిసికొంటే సర్వము తెలియబడునో అదియే ఆత్మ. జ్ఞానాగ్ని చేత సంచిత, ఆగామి, ప్రారబ్ధ కర్మలు దగ్ధమై పోవుచున్నవి. ఆత్మ అప్రమేయుడు, నిత్యుడు. ఈ భౌతిక శరీరము శిథిలమైన తదుపరి, ఏ విధంగానైతే పాత వస్త్రములను వదలి నూతన వస్త్రములను ధరించుదుమో అట్లే ఆత్మ కొత్త శరీరములను ధరించును. ఆత్మ స్వభావమును మననము చేసికొనినచో జీవుడికి అపరిమితమైన ధైర్య సాహసములు చేకూరును.

శ్రీరమణ భగవాన్‌గారు ఇటీవలి కాలంలో 20వ శతాబ్దంలో తిరువణ్ణామలైలో కొండపైన విరూపాక్ష, చూత గుహలలో, స్కందా

శ్రమములో కొన్ని దశాబ్దాలపాటుండి ఆత్మ విచారణ సాగించినారు. 54 సంవత్సరాలు శ్రీరమణాశ్రమములో వుండి ప్రత్యక్షంగా ఆచరిస్తూ ఆత్మయే హృదయకుహర మధ్యమందే ప్రకాశమానమై నిక్షిప్తమైవున్నదని నొక్కివక్కాణించి చెప్పినారు. తాము ఆచరిస్తె మనకు తెలియజేసినారు.

తన తల్లి అళగమ్మగారు ఇంటికి రమ్మని శతవిధాల ప్రాధేయ పడినప్పుడు మొదటిసారి చిన్న కాగితముపై రాసి ఉపదేశము చేసినారు. "పరమేశ్వరుడు జీవులను తమ తమ ప్రారబ్ధ కర్మల ననుసరించి ఆడిస్తున్నాడు. ఏది జరుగవలసివుందో అది ఎవరెంత అడ్డుపడినా జరిగి తీరుతుందని ఏది జరుగకూడదని వుందో ఎవరెంత ప్రయత్నించినా జరుగదు అని అందుకనే మౌనమే శరణ్యమని చెప్పినారు. ఈశ్వరుడు (ఆత్మ) సర్వాంతర్యామి అని నీలోనే ఉన్నదని ఊరికే వుండు అని చెప్పినారు. కాబట్టి భగవంతుడి గురించి ఎచటికి పరిగెత్తకుండా వెంపర్లాడకుండా అనన్య భక్తి ప్రపత్తులతో ఏకాగ్రతతో, ఆత్మ విశ్వాసంతో తదేక చింతనతో తనలోవైపు చూస్తూ ఆత్మను తెలిసికొనుటకు ప్రయత్నించాలి. బహిర్గత అంటే ప్రపంచ దృష్టి కాకుండా లోదృష్టితో తనలోని ఆత్మను తెలిసికొనుటకు ప్రయత్నించాలి అని చెప్పినాడు. శ్రీరమణభగవాన్ రెండు మార్గాలను మనకు తెలియజేసినాడు. 1) ఆత్మవిచారణ 2) శరణాగతి; దేని ద్వారానైనా ఆత్మను చేరవచ్చునని అన్నారు.

గురువుగారు మార్గము చూపిస్తారు. చేరవలసింది మనమే. గుఱ్ఱానికి దప్పిక అయినప్పుడు దానిని మనము నీటివరకు

తీసుకెళ్తాము అంతేగాని మనము నీటిని త్రాగించలేము. అట్లాగే రోగికి కడుపు నొప్పిపుట్టినప్పుడు వైద్యుడి వద్దకు తీసుకెళ్తాము కాని మనము మందు తినలేము రోగి వాడినచో తగ్గును. ఆత్మను వెలుగుతో పోల్చినారు. వెలుగులో చీకటి వున్నట్లుగా ఆత్మలో అనాత్మ అనగా ఈ జగత్తంతా వ్యాపించియున్నది. ఆత్మ సిద్ధి కొరకు నిరంతరం అప్రయత్నంగా జరుగవలెను. ఒక దశలోని మార్గమే ఇంకొక దశలో గమ్యమగుచున్నది. ప్రయత్నం లేకుండా ఆపలేని జపము సాగుతుంటే అనే ఆత్మశుద్ధిగా జరుగుచున్నది. అయితే వేదాంత వాక్యాల ద్వారా వెలగట్టలేని సంపదవలన బంధువర్గము వలన మోక్షప్రాప్తి కలుగదు. "న కర్మణా నా ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వమానసుః" కావున సత్సంగాలవలన సమదృష్టి వలన, సత్ ప్రవర్తన వలన, ధర్మచింతన వలన అమృతత్వము లభించును.

ఆదిశంకరులవారు అద్వైతము, ద్వారా ప్రవేశపెట్టిన సాధనా చతుష్టయములను పాటించాలి. అప్పుడుగాని ఆత్మను చేరటానికి అవకాశముండును. అనేకాకుండా శంకరభగవత్పాదుల వారు ఆత్మను ఇలా తెలియజేసినారు. ఏది సర్వత్రా వ్యాప్తిస్తూ మిగిలిన వాటిని కబళించునో అదే ఆత్మ దృష్టాంతము. సముద్రము తన తరంగాలను వ్యాపించినప్పటికి మ్రింగివేయును. అప్పుడు జలమే అగుచున్నది. దాని స్వస్వరూపము తెలిసికొనుట, ఏ పదార్థానికైనా దాని మూలపదార్థము ఏది వున్నదో అదే ఆత్మ.

# You're not the Doer

(Talk 87)

Dr. K. Subrahmanaian

The moment our children begin to have a mind of their own, we alternate between happiness and unhappiness. We would like them to be happy, and so we advise them. You want your son to be an engineer, whereas, he wants to be a doctor. You want your son to be what you would like him to be, and he wants to be what he wants to be - he has a mind of his own. As he gets older, things become more complicated - when he has his own family, you realize that he is more interested in his own son, than he is in you. You feel that he should pay more attention to you for what you have done. You feel hurt when he doesn't; you feel ignored. On such occasions, it is human to think that you are no longer needed in this world.

We need to realize that affection is one thing, and attachment another. For example, can anyone say his attachment to his wife and children is greater than his attachment to himself? We all know, that if there is one person whom we are totally attached to, it is ourselves. The wife might say, she couldn't live without her husband, and the husband might say, he couldn't live without his wife. But we all know that these are mere words; we don't really mean them. Otherwise, there wouldn't be widows and widowers. Therefore, when somebody says that he cannot live without another person, he is saying something he doesn't really mean. As far as our children are

concerned, we must understand that we don't own them; they do not belong to us. Though we do many things for them to make them independent, they don't belong to us at any time. But because of our attachment to them, we build castles in the air about how they will be with us all our life. These things don't happen. Our parents must have wanted the same thing, and look what happened - we became independent of them.

